క్లుప్తంగా

ముగిసిన శ్రీరామనవమి వేడుకలు



అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

కొయ్యలగూడెం: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా కొయ్యలగూడెం శ్రీరామ్‌నగర్ వాటర్ ట్యాంక్ రామాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. దాతలు సమర్పించిన భూరి విరాళాలతోనూ, భక్తులు సమర్పించిన ప్రసాదాలతోనూ మూడు వేల మందికి పైగా భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. పరింపూడి, తూర్పు పేట రామాలయాల వద్ద రాత్రికి అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాత పూర్ణచంద్రరావుకు విరాళం బాండ్‌ను అందిస్తున్న ఆలయ సూపరింటెండెంట్

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పతకానికితో భక్తుడు సోమవారం రూ.1,01,116 విరాళంగా అందజేశారు. విజయవాడలోని భవానీపురానికి చెందిన ఇమ్మడిశెట్టి పూర్ణచంద్రరావు ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ సూపరింటిండెంట్ హయగ్రీవాచారి విరాళం బాండ్‌ను అందించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



సీతారాములను దర్శించుకుంటున్న భక్తులు

పోలవరం రూరల్: మండలంలోని ఎల్‌ఎన్ డీపేట గ్రామంలో కోండ్రుకోట పునరావాస కేంద్రంలో శ్రీరామచంద్ర మూర్తి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేపట్టారు. అనంతరం అన్నసమారాదన నిర్వహించారు. దాతల సహకారంతో పునరావాస కేంద్రంలో రామాలయ నిర్మాణం చేపట్టినట్లు ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్ తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

జంగారెడ్డిగూడెం: అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రచారం చేసేందుకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు స్థానిక అగ్నిమాపక దళ అధికారి జి.అబ్రహం చెప్పారు. సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద వారోత్సవాల కరపత్రాలను జీవీ మాల్ మేనేజర్ కాకి మురళీ శ్రీనివాస్ విడుదల చేశారు. వారోత్సవాలు ప్రారంభమైనట్టు అబ్రహం తెలిపారు. ముంబాయి ఓడరేవులో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించి, వారోత్సవాలను ప్రారంభించారు. పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

టి.నరసాపురం: మండలంలోని రాజుపోతేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తగూడెం ఫీడర్‌కు ఆర్‌డీఎస్ఎస్ పనులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫీడర్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అయ్యప్ప స్వామికి పూజలు

భీమడోలు: గుండుగొలనులోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారిని విశేషంగా ముస్తాబు చేశారు. పూజారి లంకా శివకుమార్ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు. పెద్దలు చీమల చిన్నారావు, ముత్యాల నరసింహారావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భావజాలమే స్ఫూర్తి

- మాజీ హోం మంత్రి తానేటి వనిత
- వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు



ద్వారకాతిరుమల: మాజీ హోం మంత్రి తానేటి వనితకు కేక్ తినిపిస్తున్న మహిళలు



పోలవరం రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



కామవరపుకోట: అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కంభం విజయరాజు



చింతలపూడి: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ రాంబాబు నాయక్, జెడ్పీటీసీ నీరజా సుధాకర్



టి.నరసాపురం: అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై ఎం.జయబాబు



వేలేరుపాడు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న నాయకులు

ద్వారకాతిరుమల: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భావజాలం, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత అన్నారు. మండలంలోని పావులూరివారిగూడెం, ద్వారకాతిరుమల, పంగిడిగూడెం, హనుమాన్లగూడెం, దొరసానిపాడు, గొల్లగూడెం గ్రామాల్లో సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ హోంమంత్రి వనిత కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పోల్కంపల్లి అనీల్, బొండాడ వెంకన్నబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, భోగరాజు సాయికృష్ణ, దాకారపు అగ్గియ్య, ఎలమర్తి దుర్గాదేవి, సాలి వేణు, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, అమృత ఏసుబాబు, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి చంద్రం, పానమాల ఉమామహేశ్వరరావు, చెన్నూరి రామకృష్ణ, దూలపల్లి ప్రసాద్, యాచమనేని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో..

చింతలపూడి: మండలంలో వాడవాడలా బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ డాక్టర్ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేరళ మాజీ అదనపు డీజీపీ పి.విజయానంద్, మాజీ ఏఎంసీ చైర్మన్ జె.ముత్తారెడ్డి, మాజీ సర్పంచ్ సీహెచ్ ధర్మరాజు, కలకుర్తి నాగేశ్వరరావు, క్రిస్టోఫర్, సయ్యద్ బాబు, ఎండీ జిలాని, ఎన్.లెనిన్‌బాబు, ఎస్‌కే ఆజాద్ బాబు, బుచ్చిబాబు, కాకర్ల సత్యనారాయణ, పిట్టా వేణు, తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో..

బుట్టాయగూడెం: బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సై దుర్గామహేశ్వరరావు, కేవీపీఎస్ నాయకులు అందుగుల ఫ్రాన్సిస్, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జీలుగుమిల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మొడియం శ్రీనివాసరావు, కొవ్వాసి శ్రీనివాసరావు, కారం వాసు, చోడెం చంద్రరావు, గంగరాజు, సోడెం ముక్కయ్య, జలగం అరుణ, కొవ్వాసు ద్రౌపది, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలే యువతకు స్ఫూర్తి

లింగపాలెం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన సేవలు కృషి మరువలేనివని వైఎస్సార్‌సీపీ నేతలు పేర్కొన్నారు. సోమవారం మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పలపాటి వరప్రసాద్, ముసునూరి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి గుర్రాల కృష్ణకుమారి, సొంగా సందీప్, నూతలపాటి శ్రీను, ఎ.ఆనంద్, సేవా రాజేష్, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ

కొయ్యలగూడెం: భారతరత్న బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ నడుస్తోందని, ఆయన స్ఫూర్తిగా రాజకీయ ప్రజా ప్రతినిధులు నడుచుకోవాలని మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు పేర్కొన్నారు. జెడ్పీ గెస్ట్‌హౌస్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద 134వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గంజిమాల రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మేకల అన్నవరం, గంటా శ్రీను, ఏలేటి చంద్రం, సంకు కొండ, దూలపల్లి కాంతారావు, చిక్కాల దుర్గాప్రసాద్, మారిశెట్టి శ్రీను, కంభంపాటి బుజ్జిబాబు, చిడిపి రవి, నిక్కర్ నాగేశ్వరరావు, చిటికెన నాగార్జున, బిరుదుగట్ల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడులో..

వేలేరుపాడు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కురిమెల్ల రమేష్, అర్జ మనోహర్, కేశగాని శ్రీనివాసరావు, కొక్కెరపాటి రవీంద్ర, సంగీతరావు, రాజశేఖర్, సుమన్, శివరామకృష్ణ, సత్యనారాయణ, భీమయ్య, రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో..

టి.నరసాపురం: మండలంలో వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నోముల సత్తిబాబు, జాకీర్, అర్జా సాగర్, మారుమూడి రాంబాబు, గుండె మహారాజు, ఓగిరాల విజయ్, కాకిరాల వెంకటేశ్వరావు, భోళ్ల శివాజీ, నేతల వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో..

కుక్కునూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రావు వినోద్, రాయి రవి, రాయి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో

పోలవరం రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పోలవరం, గూటాల గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, బుగ్గా మురళీకృష్ణ, పాడుం శ్యామ్, సొబ్బన మోహన్, బండారు అప్పారావు, అక్కాబత్తుల రాజు, సొబ్బన ఆనందరావు, ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్, కారం భాస్కర్, డేవిడ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో..

కామవరపుకోట: మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ రవిచంద్ర, తడికలపూడి ఎస్సై పి.చెన్నారావు, దళిత నాయకులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అంబేడ్కర్ జయంతి

జంగారెడ్డిగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, ముప్పిడి వీరాంజనేయులు, ముప్పిడి శ్రీను, నేకూరి కిషోర్, పీపీఎస్ చంద్రరావు, లోకవరపు వెంకటేశ్వరరావు, ఉగ్గం దుర్గాప్రసాద్, బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, జెట్టి ఆదిత్య, కుక్కల ధర్మరాజు, గెద్దాడ శ్రీనివాసరావు, పెసరగంటి త్రిమూర్తులు, కాసర సురేష్ రెడ్డి, మహమ్మద్ షరీఫ్, శరస్ రెడ్డి, వీరవల్లి సోమేశ్వరరావు, సీహెచ్ అచ్యుతరామయ్య, ఎల్‌వీఆర్, ఏఈ రాజేష్, సోమరాజు, ఎంవీ శ్యాంబాబు, అల్లాడి రాజు, ఎంఎ నబీ, కొడమ జ్యోతి, లక్కవరం ఎస్సై శశాంక, యడ్లపల్లి రాధిక, పోల్నాటి శ్రీనివాసరావు, జుజ్జువరపు తాతారావు, విస్సంపల్లి సిద్దు, జెట్టి గురునాథరావు, ఎ.శ్యామలా రాణి, మొగలి మంగ, తోనం సోమాలమ్మ, రెడ్డిబోయిన సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం: అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



లింగపాలెం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బుట్టాయగూడెం: అంబేడ్కర్ జయంతిలో వేడుకల్లో నృత్యాలు చేస్తున్న యువకులు



కుక్కునూరు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ట్రాఫిక్ జామ్‌తో ప్రజల ఇక్కట్లు



వై.జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ అవడంతో నిలిచిపోయిన వాహనాలు

కొయ్యలగూడెం: వై.జంక్షన్ సమీపంలో జంగారెడ్డిగూడెం వైపు కొయ్యలగూడెం వైపు తరచూ వాహనాలు ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుంటున్నాయి. వై.జంక్షన్ వద్ద టీ కార్నర్, టిఫిన్ సెంటర్ల ముందు లారీలను నిలిపి డ్రైవర్లు, క్లీనర్లు నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నారు. దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి, ఇతర వాహనదారులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుసగా ఆగి ఉండే లారీలు రెండు వైపులా నిలిచిపోతుండడంతో వేగంగా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వై.జంక్షన్ నుంచి జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్‌కి వెళ్లే రహదారి (పాత వంతెన రోడ్డు) ఖాళీగా ఉన్నప్పటికీ అటువైపు వాహనాలను నిలపకుండా నేషనల్ హైవేపైన నిలిపివేస్తుండడంతో సమస్యకు కారణమైందని ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించాలని ప్రజలకు కోరుతున్నారు.

మాజీ హోం మంత్రి వనిత పరామర్శలు



వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న మాజీ హోం మంత్రి

ద్వారకాతిరుమల: మండలంలోని తక్కెళ్లపాడుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ముల్లంగి భానురెడ్డి, గుణ్ణంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఆర్‌టీఐ విభాగ అధ్యక్షుడు బాలం వెంకటేశ్వరరావులను మాజీ హోంమంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత సోమవారం పరామర్శించారు. భానురెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి, అలాగే వెంకటేశ్వరరావు తండ్రి భరతయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వనిత బాదితుల ఇళ్లకు వెళ్లి, ముందుగా మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నీలకంఠరెడ్డి, ఈశ్వరరెడ్డి, మల్లెపూల నాగమణి, దాసరి రాంబాబు, దొప్పసాని రాంబాబు, కొడుదుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై వివక్ష తగదు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కొయ్యలగూడెం: రోజువారీ ప్రభుత్వ వేతనంతో పని చేస్తున్న దళితులైన చిరుద్యోగులపై వివక్ష తగదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు పేర్కొన్నారు. సోమవారం పొంగుటూరు గ్రామంలో సర్పంచ్ పసుపులేటి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. పొంగుటూరు గ్రామానికి చెందిన ముగ్గురు దళిత ఉద్యోగులను తొలగించి తమకు అనుకూలమైన వారికి ఉద్యోగాలు ఇప్పించాలని చూస్తున్న కూటమి నేతల తీరును నాయకులు తప్పుబట్టారు. ఎంపీటీసీ నేలపోలు దుర్గారావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నియోజవర్గ కన్వీనర్ ఏలేటి చంద్రం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూలపల్లి కాంతారావు, నాయకులు కంభంపాటి బుజ్జిబాబు, నారా రామకృష్ణ, గేలం శ్రీను, చిడిపి రవి, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయలను కాపాడాలి



భక్తులకు శ్రీరామ జపయజ్ఞం వివరిస్తున్న సదానంద స్వామి

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కామవరపుకోట: ప్రతి ఒక్కరూ హైందవ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని కొంతమూరు షణ్ముఖం పీఠం అధిపతులు సదానంద స్వామీజీ అన్నారు. తడికలపూడిలో గల గంగేశ్వర్ స్వామి ఆలయంలో సోమవారం శ్రీరామ జపయజ్ఞం, గోపూజ, పూర్ణహుతి, ప్రసాద వితరణ నిర్వహించారు. సోమవారం కావడంతో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సదానంద స్వామి మాట్లాడుతూ దేశ ధర్మాలు దేవాలయాల రక్షణ కోసం సంకల్పించే ఈ యజ్ఞంలో మనందరం పాల్గొని మన గడ్డమీద ధర్మానికి ప్రతిరూపమైనటువంటి శ్రీరామచంద్రుణ్ణి ప్రతిష్ఠించుకోవడానికి 200 సంవత్సరాలు పైగా పట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ మేల్కొని మన సంస్కృతి సంప్రదాయాలను, మన ఆలయ వ్యవస్థ గొప్పతనాన్ని ముందు తరానికి అందించేలా ప్రతి ఒక్కరు ధర్మరక్షకులుగా మారాలన్నారు. మన ముందు జరిగే ప్రతి తప్పును ఎత్తిచూపి పోరాడాలన్నారు. దీనికి బలమైన ఆలోచన విధానం నాయకత్వం పటిమ కావాలని, అందుకే శ్రీషణ్ముఖ పీఠం పీఠాధిపతి సస్కానంద స్వామీజీ నడుం కట్టారని తెలిపారు. కార్యక్రమంలో అత్తిలి వెంకటేశ్వరరావు, వంగపల్లి శ్రీనివాసరావు, చక్కని భాస్కరరావు, దూత బాలాజీ, మేక వసంతరావు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి



మాట్లాడుతున్న సీపీఎం నేత రవి

కుక్కునూరు: రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. సోమవారం వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక చర్చి హాస్టల్‌లో వై.నాగేంద్రరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రవి మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలో భాగమే వక్ఫ్ చట్ట సవరణ బిల్లు అన్నారు. అనంతరం ముస్లింలు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్, సర్పంచ్ రావు మీనా, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

భీమడోలు: పంచాయతీ పరిధిలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పథకపు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని డ్రైయినేజీ పూడిక తీత పనులు చేపట్టారు. ఫీల్ట్ అసిస్టెంట్ పదవీ విరమణ కావడంతో ఉపాధి హామీ పనులు ముందుకు సాగక ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు పనులు కల్పించాలని మండల వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ ముళ్లగిరి జాన్సన్ పలు సార్లు అధికారులకు విన్నవించారు. అయితే 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు ముందుగానే పూర్తి అయ్యాయని అధికారులు చెబుతున్నారు. అయితే అధికారులు స్పందించి ఉపాధి హామీ పనులు చేపట్టారు.